క్లుప్తంగా

బోనాల పండుగ


ఆకట్టుకున్న పోతరాజుల విన్యాసాలు

ఖానాపూర్: పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో ముత్యాల పోచమ్మ సదర్‌బోనాల పండుగ గురువారం ఘనంగా నిర్వహించారు. రెండేళ్లకోసారి నిర్వహించే ఆలయ వార్షికోత్సవానికి ఆయా కాలనీల భక్తులు బోనాలతో ఊరేగింపుగా తరలివచ్చారు. ఈసందర్భంగా పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అమ్మవారికి మొక్కులు చెల్లించుకొని నైవేద్యం సమర్పించారు. అంతకుముందు అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

పరామర్శ

లక్ష్మణచాంద: మండలంలోని ధర్మారంలో మాజీ సర్పంచ్ అయిండ్ల శ్రీధర్‌రెడ్డి మేనత్త గంగవ్వ ఇటీవల మృతి చెందారు. గురువారం బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వల్లకొండ సత్యనానాయణగౌడ్ గ్రామానికి వెళ్లి శ్రీధర్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు శ్రీనివాస్, ముత్యంరెడ్డి, రాజేందర్ ఉన్నారు.

ఆవును కాపాడిన కార్యకర్తలు

ఖానాపూర్: పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న డ్రెయినేజీ వరదలో గురువారం ఓ ఆవు చిక్కుకుంది. స్థానిక బజరంగ్‌దళ్ కార్యకర్తలు అక్కడికి వెళ్లి ఆవును బయటకు తీసి దానికి వైద్య చికిత్స చేయించారు.

ఒకేరోజు 73 కేసుల పరిష్కారం

భైంసాటౌన్: భైంసాలోని ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ జూనియర్ సివిల్ కోర్టులో జడ్జి దేవేంద్రబాబు ఒకేరోజు 73 క్రిమినల్ కేసులు పరిష్కరించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే ఒకేరోజులో అధికసంఖ్యలో కేసులను విచారించి తీర్పు వెల్లడించడం ఇదే మొదటిసారని కోర్టు అధికారవర్గాలు తెలిపాయి. గతంలో లోక్ అదాలత్‌లో సైతం 416 కేసులు పరిష్కరించినట్లు వెల్లడించారు.

పునరావాస కేంద్రం పరిశీలన

నిర్మల్‌టౌన్: పాలకుల నిర్లక్ష్యం కారణంగా నిర్మల్ పట్టణం వరదలతో మునిగిందని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్ ఆరోపించారు. జిల్లాకేంద్రంలో నీట మునిగిన జీఎన్‌ఆర్, వైఎస్సార్, విశ్వనాథ్‌పేట్ కాలనీలో గురువారం పర్యటించారు. స్థానిక అల్ఫోర్స్ పాఠశాలలో ఉన్న బాధితులను కలిసి ధైర్యం చెప్పారు. పార్టీ మహిళా విభాగం జిల్లా కన్వీనర్ ఎస్కే లక్ష్మి, నియోజకవర్గ ఇన్‌చార్జి గణేశ్, కరుణ, గంగామణి, మహమ్మద్ తదితరులు ఉన్నారు.

పాతాళగంగ పైపైకి..



లక్ష్మణచాంద: భారీ వర్షాలకు మండలంలోని చామన్‌పెల్లిలో ఓ రైతు చేనులో ఉన్న బోరు మోటార్ నుంచి పాతాళగంగ ఉబికి వస్తోంది. గురువారం మోటార్ ఆన్ చేయకుండానే నీళ్లు పైకి వస్తున్న దృశ్యమిది.

రైతుబజార్‌లో..

కూరగాయలు	కిలో(రూ.లో)
టమాటా	100
వంకాయ	80
బెండకాయ	60
పచ్చిమిర్చి	100
కాకరకాయ	100
బీరకాయ	100
క్యారెట్	140
గోరుచిక్కుడు	60
కొత్తిమీర	120
అల్లం	220
ఎల్లిగడ్డ	200
ఉల్లిగడ్డ	35
ఆలుగడ్డ	40

- నిర్మల్‌టౌన్

సినిమాలు



తిరుమల : బ్రో
నారాయణ : బేబీ


లక్ష్మణచాంద: చామన్‌పెల్లి రోడ్డుపై నుంచి వెళ్తున్న వాగు


లక్ష్మణచాందలో పారుతున్న చెరువు అలుగు


దిలావర్‌పూర్‌లోని ఓ వీధిలో వరద



భైంసారూరల్: మహాగాంలో మునిగిన ప్రాథమిక పాఠశాల

వర్షం.. కొండంత కష్టం

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో జిల్లా తడిసి ముద్దయింది. వాగులు, చెరువులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో వంతెనలు పొంగి పొర్లుతున్నాయి. పలు చోట్ల రోడ్లు కొట్టుకుపోగా ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. సారంగపూర్ మండలం సాయినగర్-ధని మధ్యలో ఉన్న లోలెవెల్ వంతెన వద్ద ఓ వ్యక్తి కారు అజాగ్రత్తగా నడపడంతో బోల్తా పడింది. స్థానికులు కారును బయటకు తీశారు. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదు. క్షేత్రస్థాయిలో పోలీసులు, అధికారులు, పాలకులు పర్యటిస్తూ పరిస్థితి సమీక్షిస్తున్నారు. వరద చేరడంతో బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. – సాక్షి నెట్‌వర్క్

- లక్ష్మణచాంద మండలంలోని తిర్పెల్లి, చామన్‌పెల్లి వద్ద కనకాపూర్ వాగు ఉధృతికి రాకపోకలు నిలిచిపోయాయి. ధర్మారం-మల్లాపూర్ మధ్య రోడ్లపై వరద పారుతోంది.
- భైంసాలోని గడ్డెన్నవాగు ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో ఖత్‌గాం, హజ్గుల్, బోరిగాం, కామోల్, పేండ్‌పెల్లి గ్రామాల్లో పంటలు నీట మునిగాయి. పల్సికర్ రంగారావు ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ ఊళ్లోకి రావడంతో గుండేగాం నీట మునిగింది. భైంసారూరల్ సీఐ నైలు, ఎస్సై శ్రీకాంత్ గ్రామంలో పర్యటించి ఉన్నతాధికారులకు నివేదించారు. గుండేగాం-మహాగాం,దేగాం-ఇలేగాం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. తిమ్మాపూర్ చెరువుకు గండి పడింది.
- నర్సాపూర్(జి) మండలంలో 15 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఏఎస్‌వో సాయి కృష్ణ తెలిపారు.
- లోకేశ్వరం మండలంలోని పంచగుడి వంతెన వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. లోకేశ్వరం భగీరథ, ధర్మోరా పెద్దచెరువులు అలుగు పారగా పుస్పూర్, బిలోలి, హవర్గా, సాథ్‌గాం, హథ్‌గాం గ్రామాల్లో పంటలు మునిగాయి.
- కుంటాల మండలం సూర్యాపూర్, అందాకూర్ చెరువు కట్టలపై నుంచి వరద వెళ్లడంతో రాజాపూర్ తండా, కొత్త వెంకూర్, పాత వెంకూర్, ఓలా ప్రజలు ఆందోళన చెందారు. అందాకూర్ చెరువు అలుగుకు అధికారులు గండి కొట్టి సహాయక చర్యలు చేపట్టారు. మెదన్‌పూర్, అంబుగామ, సూర్యాపూర్, లింబా(బీ), కొత్తవెంకూర్-పాతవెంకూర్ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కొత్తవెంకూర్‌లో పశువులు వరదలో చిక్కుకుపోగా రక్షించారు. లింబా(కే), లింబా(బీ), మెదన్‌పూర్, అందాకూర్, వెంకూర్ గ్రామాల్లో ఎనిమిది ఇళ్లు దెబ్బతిన్నాయి. మండలంలో 20 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఏఎస్‌వో సాయన్న తెలిపారు.
- దిలావర్‌పూర్‌లో వరదల కారణంగా దిలావర్‌పూర్ నుంచి గుండంపల్లికి రాకపోకలను ఎస్సై గంగాధర్ నిషేధించారు.
- మామడ మండలం గాయిద్‌పల్లి నుంచి మొండిగుట్టకు వెళ్లే రాకపోకలు నిలిచిపోయాయి. పొన్కల్‌లో ఇళ్లలోకి రావడంతో బాధితులను పునరావాస కేంద్రానికి తరలించారు.
- నిర్మల్‌రూరల్ మండలంలోని అక్కాపూర్ చెరువు కట్టపై బుంగ పడడంతో రూరల్ తహసీల్దార్ ప్రభాకర్ పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని సిద్దాపూర్ వంతెన మునిగిపోవడంతో కొట్లు, సిద్దులకుంటకు రవాణా వ్యవస్థ నిలిచిపోయింది.
- ముధోల్ మండలంలోని బోరిగాం, ముధోల్ లోలెవల్ వంతెనలపై వరద ప్రవహించడంతో ఎస్సై సాయికిరణ్ రాకపోకలు మూసివేయించారు. పలు ఇళ్లు దెబ్బతిన్నాయి. విఠోలి, ముధ్గల్‌కు రాకపోకలు నిలిచిపోయాయి.


లోకేశ్వరం మండలం ధర్మోరలో వరదలో మునిగిన వరి పొలాలు


భైంసారూరల్: తిమ్మాపూర్ చెరువుకు గండి పడటంతో బయటకు వెళ్తున్న నీరు


సారంగపూర్: రవీంద్రనగర్ సమీపంలో వరిపొలంలో ఏర్పడిన ఇసుక మేటలు


కుంటాల-అందాకూర్ రోడ్డుపై వరద పరిశీలిస్తున్న భైంసారూరల్ సీఐ నైలు, నాయకులు


నర్సాపూర్(జి) గ్రామశివారులో కాళేశ్వరం 27వ ప్యాకేజీ కెనాల్‌కు గండి పడి వెళ్తున్న నీరు


నిర్మల్‌రూరల్: అక్కాపూర్ చెరువు కట్టపై బుంగ పరిశీలిస్తున్న తహసీల్దార్ ప్రభాకర్, తదితరులు


మామడ: పొన్కల్‌లో ఇళ్లలోకి వరద రావడంతో బాధితులను పునరావాస కేంద్రానికి తరలిస్తున్న అధికారులు


లోకేశ్వరం: పుస్పూర్ గ్రామంలో ఇళ్లను ఆనుకొని ప్రవహిస్తున్న గడ్డెన్నవాగు


జిల్లా కేంద్రంలోని శివాజీ చౌక్‌లో ట్రాఫిక్ కంట్రోల్ చేస్తున్న పోలీసులు


నిర్మల్‌రూరల్: మేడిపల్లి చెరువులో చేపలు పడుతున్న మత్స్యకారులు


సారంగపూర్: సాయినగర్ - ధని మధ్య వంతెనపై నుంచి పడిన కారు

ఖానాపూర్‌లో కుండపోత వర్షం


వాగు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్


కుమురంభీం చౌరస్తా వద్ద రోడ్డుపై వరద

ఖానాపూర్: పట్టణంలోని గాంధీనగర్ సమీపంలో రెంకోని వాగును ఎమ్మెల్యే రేఖానాయక్ వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు.

మండలంలోని తర్లపాడ్-దిలావర్‌పూర్ మార్గంలోని రెంకోని వాగు వంతెనపై వరద వెళ్లడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఖానాపూర్, కడెం మండలాల్లోని 20 గ్రామాలకు రోజంతా రాకపోకలు నిలిచిపోయాయి. పెంబి, కడెం, దస్తురాబాద్ వెళ్లే వాహనాలు పట్టణంలోని కుమురంభీం చౌరస్తా మీదుగా వెళ్లాల్సి వచ్చింది. కుమురంభీం చౌరస్తాలో వరద చేరడంతో సుమారు నాలుగు గంటలపాటు నిర్మల్‌కు రాకపోకలు నిలిచిపోయాయి.

మునిగిన కాలనీలు


సహాయక చర్యల్లో పాల్గొన్న సభ్యులు

ఖానాపూర్ పట్టణంలోని జేకేనగర్, రాజీవ్‌నగర్ కాలనీల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. కౌన్సిలర్ చిన్నం సత్యం, జాన్సన్‌నాయక్ యువసేన సభ్యులు స్వచ్ఛందంగా సహాయక చర్యలు చేపట్టారు. నీటమునిగిన నివాసాల బాధితులను మరో చోటకు తరలించారు.

మంత్రి, ఎమ్మెల్యేకు నిరసన సెగ


పోలీస్‌స్టేషన్ వద్ద కాంగ్రెస్ నాయకులు

కడెం: ప్రజాప్రతినిధుల వైఫల్యం కారణంగానే కడెం ప్రాజెక్టుకు ముప్పు వచ్చిందని వివిధ పార్టీల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి నిర్మల్‌కు మాత్రమే మంత్రి అని..ఎమ్మెల్యే రేఖానాయక్ కమీషన్ల ఎమ్మెల్యే అని వీరి వల్లే కడెంకు ఈ దుస్థితి వచ్చిందని మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ అన్నారు. అంతకుముందు ఆదిలాబాద్ జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, ఉట్నూర్ జెడ్పీటీసీ చారులత రాథోడ్ ప్రాజెక్టును సందర్శించారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్ట్..

మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఎమ్మెల్యే రేఖానాయక్ ప్రాజెక్ట్ సందర్శించి వస్తుండగా ప్రధాన రహదారిపై వారిని కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారు. మంత్రి, ఎమ్మెల్యే గోబ్యాక్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అడ్డుతగిలిన కాంగ్రెస్ నాయకులు సతీశ్‌రెడ్డి, మల్లేశ్, రఫీక్, భూషణంను పోలీసులు అరెస్ట్ చేసి స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

అత్యవసరమైతేనే బయటకు రావాలి


హవర్గలో మాట్లాడుతున్న తహసీల్దార్ సరిత

లోకేశ్వరం: భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతేనే ప్రజలు బయటకు రావాలని తహసీల్దార్ సరిత అన్నారు. గురువారం మండలంలోని హవర్గ, బిలోలి, పుస్పూర్, సాథ్‌గాం, హథ్‌గాం, మన్మద్ గ్రామాల్లో తహసీల్దార్, సిబ్బందితో కలిసి పర్యటించారు. భైంసాలోని గడ్డెవాగు ప్రాజెక్టు గేట్లు ఎత్తివేయడంతో వరద నీరంతా పుస్పూర్ గ్రామం ఆనుకొని ప్రవహిస్తోంది. 1983లో తర్వాత ప్రాజెక్టు నుంచి నీరు ఎక్కువగా విడుదలవడం ఇదే తొలిసారని ప్రజలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సోలమాన్‌రాజ్, సర్పంచ్ భుజంగ్‌రావు, సాయారెడ్డి తదితరులున్నారు.

మొన్న అలా.. నిన్న ఇలా


ఆదివారం వరి నాట్లు వేస్తున్న కూలీలు


గురువారం చెరువును తలపిస్తున్న పొలం

నర్సాపూర్(జి): మండలకేంద్రంలో పోలీస్‌స్టేషన్ పక్కన తోకల లస్మన్నకు చెందిన రెండున్నర ఎకరాల్లో ఈనెల 23న ఆదివారం కూలీలు వరినాటు వేశారు. కానీ గురువారం వరినారు కొట్టుకుపోయింది. పొలం చెరువును తలపించింది. ప్రభుత్వం పరిహారం ఇచ్చి ఆదుకోవాలని బాధితుడు వేడుకుంటున్నాడు.

ఆపద వస్తే ఫోన్ చేయండి

- నిర్మల్‌లో టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు
- మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్


ప్రధాన రోడ్డుపై నుంచి వరద వెళ్లేలా డివైడర్ పగులగొట్టిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్

నిర్మల్‌టౌన్: భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు 24 గంటలు అందుబాటులో ఉంటారని.. ప్రజలు ఆపద వస్తే మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 79933 96793 కు ఫోన్ చేస్తే వచ్చి ఆదుకుంటారని మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, బీఆర్‌ఎస్ నాయకులు అల్లోల గౌతమ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జీఎన్‌ఆర్, విశ్వనాథ్, వైఎస్‌ఆర్, శివాజీచౌక్, శాస్త్రినగర్ కాలనీల్లో పర్యటించారు. జీఎన్‌ఆర్ కాలనీ నీట మునగడంతో కాలనీవాసులను పక్కనున్న అల్ఫోర్స్ పాఠశాలకు తరలించారు. ప్రధాన రోడ్లపై నిలిచిన వర్షపు నీటిని మున్సిపల్ సిబ్బంది డివైడర్ పగులగొట్టి మళ్లించారు. స్థానిక ఆర్.ఆర్ గార్డెన్ సమీపంలో ఇండియన్ పెట్రోల్‌బంక్ నీట మునిగింది. కార్యక్రమంలో అల్లోల సురేందర్ రెడ్డి, నాళం శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు దేవిదాస్, మురారి, కౌన్సిలర్ నర్సాగౌడ్, తదితరులు ఉన్నారు.

'ముంపు సమస్య పాలకుల పాపమే'


పర్యటిస్తున్న మహేశ్వర్ రెడ్డి

నిర్మల్‌చైన్‌గేట్: నిర్మల్‌లో ముంపు సమస్య పాలకుల పాపమే అని బీజేపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో నీటమునిగిన సిద్దాపూర్, జీఎన్‌ఆర్ కాలనీ, మంచిర్యాల చౌరస్తా ప్రాంతాలను గురువారం సందర్శించారు. ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పాలకుల నిర్లక్ష్యం, కబ్జాలు, అనాలోచిత విధానాలతో నిర్మల్ పట్టణం మునుగుతోందన్నారు. ఆయన వెంట నాయకులు అయ్యన్నగారి భూమయ్య, రావుల రాంనాథ్, సాదం అరవింద్ నాయకులు పాల్గొన్నారు.